క్లుప్తంగా

మల్లూరమ్మకు పూజలు



ప్రత్యేక అలంకరణలో మల్లూరమ్మ

చిన్నమండెం : మండల పరిధిలోని మల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ మల్లూరమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కావడంతో అమ్మవారిని పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందుకున్నారు.

మణికంఠుడికి ఉత్తర నక్షత్ర పూజలు



రాజంపేట రూరల్ : ఉత్తరా నక్షత్రంలో జన్మించిన శ్రీ అయ్యప్ప స్వామికి వేడుకగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి పల్లకీ సేవ నిర్వహించారు. పట్టణ శివార్లలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో గురువారం నిర్వహించిన ఈ వేడుకలలో మాల ధారాలు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ గురుస్వామి కొండా సత్యనారాయణ అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలు అందజేశారు. పల్లికీలో అయ్యప్పను కొలువు దీర్చి ఆలయం చుట్టూ తిప్పారు. ఈ వేడుకలలో ధర్మకర్తలు, భక్తులు, మాలధారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన



డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు : మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు స్వగ్రామంలో జరుగుతున్న రూ. 70 లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పనులను గురువారం సాయంత్రం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న పనులు నాణ్యతా లోపం లేకుండా త్వరితగతిన జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కొరముట్ల శేఖర్, జనార్దన్‌రాజు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదును అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

రాజంపేట రూరల్ : టూవీలర్ మెకానిక్ షెడ్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న మెకానిక్ అలీం ప్రమాదానికి గురికావడంతో అతనికి టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. పట్టణంలోని బైపాస్ సమీపంలో ఉంటున్న అలీం ఇంటికి గురువారం అసోసియేషన్ ప్రతినిధులు చేరుకొని నగదును అందజేశారు. కార్యక్రమంలో టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

హస్తవరంలో పారిశుధ్య పనులు



మట్టిని తొలగిస్తున్న దృశ్యం

రాజంపేట రూరల్ : మండల పరిధిలోని హస్తవరం గ్రామ సచివాలయ పరిధిలో గురువారం పారిశుధ్య పనులను సర్పంచ్ హస్తవరం మహేంద్రరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. రహదారి నిర్మాణం హెచ్చుతగ్గులగా ఉండటంతో నిలిచిన వర్షపు నీటిని మోటరు ద్వారా పంపింగ్ చేసి గ్రామం వెలుపలికి వదిలారు. శుభ్రపరిచిన అనంతరం బ్లీచింగ్ చల్లారు. రహదారులకు ఇరువైపుల పేరుకున్న మట్టి, చెత్తను డోజర్ సాయంతో తొలగించి ఎస్‌డబ్ల్యూపీసీకి తరలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సి.శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

పేదల చిరునవ్వే సీఎం ఆశయం



ఓబులవారిపల్లె : మాట్లాడుతున్న ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిశోర్ రెడ్డి



రాజంపేట టౌన్: రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కిట్‌ను అందజేస్తున్న పోలా

ఓబులవారిపల్లె : అహర్నిశలు ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బోటుమీదపల్లె గ్రామంలో ఆంధ్ర రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయికిశోర్ రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ప్రజలకు తొలుత ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మరో పది అడుగులు ముందుకు వేసి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేసి రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అన్న విషయాన్ని తెలియజేయడమే ముఖ్య లక్ష్యమని వారన్నారు.

అనంతరం వైఎస్సార్ పార్టీ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయారావు, ఎంపీటీసీ పైడి గిరినాయుడు, సర్పంచ్ నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ కేశవరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ అమరేశ్వర్ రెడ్డి, ఏపీఎం ఆర్ముగం, వైఎస్సార్‌సీపీ నాయకులు జగదాబి సురేంద్రరాజు, మారే సుకుమార్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట టౌన్ : పేద ప్రజల్లో చిరునవ్వు చూడాలన్నదే సీఎం ఆశమయని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సాయినగర్ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాల పట్టికను గురువారం ఆయన ఆవిష్కరించి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడులాగా జగన్ అబద్ధాలు చెప్పడం లేదన్నారు. ప్రజలకు మేలు జరిగివుంటేనే తనకు మద్దతు ఇవ్వాలని ప్రతి సభలోను చెబుతున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన కిట్‌ను వలంటీర్లకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కౌన్సిలర్ శ్వేత, జేసీఎస్ మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ వడ్డే రమణ, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రతాప్, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, కన్నయ్య, నరసారెడ్డి, సుబ్రమణ్యం, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

ఓబులవారిపల్లె : మండలంలోని కొర్లకుంట గ్రామంలోని అంకల పరమేశ్వరి ఆలయంలో గురువారం శ్రీ నీలకంఠేశ్వర స్వామి, భూపతిరాయుడు స్వామి, నందీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రెండు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రామ దేవత అంకల పరమేశ్వరి ఆలయంలో గ్రామస్తులు నూతన విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఏపీటీడీసీ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వత్తలూరు సాయికిశోర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని పూజలు చేయించారు. ముందు మధ్యాహ్నం విగ్రహాలను ప్రత్యేక వాహనంలో అలంకరించి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని కాయాకర్పూరం సమర్పించి పూజలు జరిపించారు.



పూజల్లో పాల్గొన్న సాయికిశోర్‌రెడ్డి తదితరులు

మధ్యాహ్నం ఎంపీటీసీ రోహిణి కూమార్‌రెడ్డి, నారంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, నారంరెడ్డి రమణారెడ్డి, సిద్దారెడ్డి, కృష్ణారెడ్డిలు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కా రూపేష్ కూమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, మారె సుకూమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాగా శుక్రమారం జరిగే విగ్రహ ప్రతిష్ఠలో ప్రభుత్వ విప్ పాల్గొననున్నారు.

రేపు చిత్రలేఖన పోటీలు

కడప ఎడ్యుకేషన్ : బాలబాలికల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ నెల 11వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం కన్వీనింగ్ కమిటీ సభ్యులు లక్ష్మిరాజా, రాజశేఖర్ రాహుల్ తెలిపారు. ఈ పోటీలను సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వీర సుదర్శన్‌రెడ్డిలు ప్రారంభిస్తారని తెలిపారు. చదువుతోపాటు మానసిక ఉల్లాసం కలిగించే ఈ పోటీలో విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

పేదల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం

చిట్వేలి : పేదలు ఆర్థిక స్వావలంభన సాధించినప్పుడే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రగాఢ విశ్వాసమని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి,ఎల్‌వీ మోహన్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం రాజుకుంట సచివాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల చెంతకు పాలనను తీసుకుపోయి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు గ్రామస్థాయిలో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థలను జగనన్న ఏర్పాటు చేశారన్నారు. దీంతో అర్హులందరికీ మంచి జరిగిందన్నారు. అందుకే రాష్ట్రానికి జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. గడప గడపకు వెళ్లి జగనన్న చేసిన మంచిని వివరించేందుకు



వలంటీర్లకు రశీదు బుక్కులను అందిస్తున్న నాయకులు

ఏర్పాటు చేసిన రశీదు బుక్కులను వారు వలంటీర్లకు అందించారు. కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి, రమణారెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, కనకరాజ, లోకేష్, నారాయణ, వి.సుబ్బరాయుడు, మల్లి, సర్పంచ్‌లు ఈశ్వరయ్య, ప్రభాకర్, ఎంపీడీఓ శివరామిరెడ్డి, ఈఓపీఆర్‌డీ శివకుమార్, బూత్ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, సంక్షేమ కన్వీనర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాలకు వన్నెతెచ్చేలా సచివాలయాలు

పెనగలూరు : రాష్ట్రంలో పరిపాలనకు, సంక్షేమానికి దిక్సూచి లాంటి వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ముద్రపల్లి పంచాయతీలోని సచివాలయ సముదాయాల నూతన భవనాలను అజయ్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డిలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీలో సచివాలయ సముదాయ భవనాలు ఆ గ్రామానికి వన్నెతెచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాట్లు చేశారన్నారు. ముఖ్యంగా సచివాలయాల సముదాయాల భవనాలకు ఒక్కో పంచాయతీకే రూ. 80 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ పంచాయతీకి 38 సంక్షేమ, అభివృద్ధి పథకాలకు రూ. 12,36,55,777లు ప్రభుత్వం వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో లబ్ధిదారులకు అందించారన్నారు. ఆర్‌బీకేలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న సీఎం జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతగానో ఉందన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని మండల వైస్ ప్రెసిడెంట్ కొండూరు విజయ్



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న కొండూరు అజయ్ రెడ్డి తదితరులు

రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎలమంచి శివయ్య నాయుడు, సతీమణి ప్రభావతి, మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, ఎంపీడీఓ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేతా చక్రపాణి, పంచాయతీరాజ్ శాఖ డీఈ బాల నరసింహులు, ఏఈ గంగులయ్య, ఎంపీటీసీ జగదీష్, డాక్టర్ తౌసీఫ్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు సిద్దవరం శ్రీనివాసులు రెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు బండి సానారెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, ధనుంజయ రెడ్డి, ఆంజనేయరెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

పుల్లంపేట : మండల కేంద్రంలోని ఎస్‌బీవీడీ సభా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జయలక్ష్మి, నిర్మలాదేవిల ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. అందరం కలిసికట్టుగా బాల్య వివాహాలను నిర్మూలించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఎవరైనా తల్లిదండ్రులు బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్, వెలుగు సిబ్బంది

హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఎం సుబ్బలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, నాగలత తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా రక్షణభేరి'ని జయప్రదం చేయండి

లక్కిరెడ్డిపల్లె : ఈనెల 15వ తేదీన విజయవాడలో జరగనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయద్రం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు పిలుపునిచ్చారు. గురువారం ఆయన సీపీఎం నేతలతో కలిసి లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల సర్కిల్ ఆవరణలో ప్రజా రక్షణభేరి ప్రచార పోస్టర్లను, కరప్రతాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జి.భోగేశ్వరయ్య, శ్రీరాములు, రెడ్డప్పరెడ్డి, చంద్ర, వెంకటరమణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన నేతలు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం రాయచోటి పర్యటనకు వచ్చారు. రాయచోటిలోని జరిగిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియాఖానం కుమారుడి వివాహానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మాజీ ఎంపీపీ జీఎండీ రఫీ కుమారుడి వివాహ వేడుకలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తదితరులు ముఖ్యమంత్రిని కలిసి, సమస్యలను విన్నవించారు. కలిసిన వారిలో వీరబల్లె మండలం గాలివీటి సోదరులు మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి, రాజంపేట వైఎస్సార్‌సీపీ నాయకుడు గాలివీటి విజయసాగర్‌రెడ్డి (మదన్‌రెడ్డి), పీఆర్‌టీయూ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ కె. శ్రీనివాస రాజు, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బారెడ్డి, సంబేపల్లె ఎంపీపీ నాగశ్రీలక్ష్మి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి తదితరులున్నారు. – సాక్షి, నెట్‌వర్క్



రాయచోటి టౌన్: అభివృద్ధి పనులపై సీఎంతో చర్చిస్తున్న గాలివీటి సోదరులు



లక్కిరెడ్డిపల్లె: స్వాగతం పలుకుతున్న ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



రామాపురం: సీఎంను కలిసిన వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు ఎస్.వెంకటసుబ్బారెడ్డి



రాయచోటి టౌన్: సీఎంకు ఉపాధ్యాయ సమస్యలు తెలుపుతున్న కె. శ్రీనివాసరాజు



సంబేపల్లె: ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ నాగశ్రీలక్ష్మి



రాయచోటి: సీఎంకు శ్రీ వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేస్తున్న బసిరెడ్డి సిద్దారెడ్డి



రాజంపేట టౌన్: సీఎంకు వినతి పత్రం సమర్పించిన మున్సిపల్ చైర్మన్ పోలా

అందరికీ అందుబాటులో ఉచిత న్యాయం

నందలూరు (రాజంపేట) : న్యాయ వ్యవస్థ ఉచిత న్యాయం అందించడం జరుగుతోందని, దానిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.లత పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో గురువారం న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పేద ప్రజలకు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీలకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి, దివ్యాంగులకు, మానసిక రోగులకు ఉచితంగా న్యాయం అందించడం జరుగుతుందన్నారు. న్యాయం అందరికీ అందుబాటులో ఉంటుందని తెలియజేయడమే లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ ముఖ్య ఉద్దేశమని వారు తెలియజేశారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ అమల్లోకి వచ్చిన రోజును న్యాయ సేవా దినోత్సవంగా జరుపుకుంటామని తెలియజేశారు. అందరూ న్యాయ సేవలు గురించి తెలుసుకోవాలన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం, లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసులను పరిష్కరించడమే లక్ష్యంగా లీగల్ సర్వీసస్ అథారిటీ యాక్ట్ పని చేస్తుందన్నారు. న్యాయవాదులు లాభాపేక్ష కోసం కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని తెలిపారు. ఫ్రీ లిటిగేషన్ కేసులు చాలా పరిష్కరించామని, పలు కేసులు ఎఫ్‌ఐఆర్‌తో పనిలేకుండా పరిష్కారం, చాలా మంది భార్యాభర్తలు సంతోషం వ్యక్తం చేశారన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు ద్వారా వివాదాలను పరిష్కరిస్తే దేశంలో న్యాయస్థానాలపై భారం తగ్గుతుందని తెలియజేశారు. వచ్చే నెల 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కోర్టు ఆవరణం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీపీ ఉమారాణి, తహసీల్దార్ సత్యానందం, కోర్టు సూపరింటెండెంట్ రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు దాసరి నరసింహులు, ఎస్.మహమ్మద్ అలీ, న్యాయవాదులు హెచ్.ఆనంద కుమార్, సుబ్బరామయ్య, ఏవీ సుబ్రమణ్యం, షమీవుల్లాఖాన్, అనుదీప్, వినయ్ కుమార్, నూర్, లీగల్ సెల్ కో–ఆర్డినేటర్ పీరా, పోలీసులు, పీఎల్‌వీలు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.



రాజంపేట: మాట్లాడుతున్న జడ్జీ కె.లత



రామాపురం: మాట్లాడుతున్న జడ్జీ ఫైజున్నిసా



రాయచోటి టౌన్: సూచనలు చేస్తున్న జడ్జీ డాక్టర్ శారద

విద్యార్థుల చట్టాలపై అవగాహన ఉండాలి

రామాపురం : విద్యార్థి దశ నుంచే భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లె మేజిస్ట్రేట్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఫైజున్నిసా పేర్కొన్నారు. మండలంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం జాతీయ న్యాయ సేవా సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకొని సదస్సు ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం 1982 బాల్య వివాహాల చట్టం విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి విద్యార్థులు విద్యార్థి దశ నుంచి తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇలాంటి న్యాయ విజ్ఞాన సదస్సులను ఉపయోగించుకొని చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమావేశంలో లీగల్ అడ్వైజర్ సిద్దయ్య, కృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయసేవలను ఉచితంగా పొందవచ్చు

రాయచోటి టౌన్ : ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయసేవలను ఉచితంగా పొందవచ్చునని రాయచోటి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ శారద జైల్లో శిక్ష అనుభిస్తున్న నిందితులకు తెలిపారు. గురువారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా రాయచోటి సబ్ జైల్లో నిందితులతో సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసేవలను పొందవచ్చునని తెలిపారు. జైల్లో వారిలో కొంతమంది విధి రాత వలనో.. క్షణికావేశం వలనో పొరపాటు చేత నేరాలకు పాల్పడి శిక్ష అనుభిస్తున్నవారు ఇక్కడ ఉంటారన్నారు. అలాంటి వారి కోసం ఉచితంగా న్యాయవాది ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. జైలు జీవితంలో గతంలో తాము చేసిన తప్పులను గుర్తించి భవిష్యత్తులో పునరావృత్తం కానీయకుండా సత్ప్రవర్తనతో బయటికి వచ్చి ఉత్తమ జీవితం గడపాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది మంద నాగేశ్వరావు, జైలు సూపరింటెండెంట్ ఎస్. ఉమామహేశ్వరనాయుడు, ఇతరా లోక్ అదాలత్ సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

చిన్నమండెం : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు ఎం.ఆంజనేయరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, వివిధ పోటీలు నిర్వహించి ఈ నెల 20వ తేదీన విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. పోటీలలో పాల్గొనేందుకు విద్యార్థులు గ్రంథాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

గాలివీడు : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ రామచంద్ర నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 14న నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి, 15న గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, 16న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, 17న డ్రాయింగ్ పోటీలు, 18న ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు 20న బహుమతులను అందించడం జరుగుతుందని తెలిపారు.

నేడు ప్రభుత్వవిప్ రాక

పుల్లంపేట : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నేడు (శుక్రవారం) మండల పరిధిలోని పీవీజీ పల్లి, కోనెయ్యగారిపల్లి గ్రామాలలో జరుగనుంది. ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డిల ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందని మండల కన్వీనర్ ముస్తాక్ తెలియజేశారు. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు హాజరయ్యే కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వేగ నిరోధకాల ఏర్పాటుకు స్థల పరిశీలన

నందలూరు (రాజంపేట) : నందలూరు బస్టాండ్ నందు జాతీయ రహదారికి ఇరు వైపులా వేగ నిరోధకాల కోసం ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ అతివేగం కారణంగా బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలిలో ఇటీవల జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి స్థానికులు సమస్యను విన్నవించగా ఆయన వెంటనే స్పందించి ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించడంతో స్థల పరిశీలన చేసినట్టు ఎంపీపీ తెలిపారు. నేడు (శుక్రవారం) పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, మండల కో–ఆప్షన్ సభ్యులు కలీం, వైఎస్సార్‌సీపీ నాయకులు పెనుబాల నాగసుబ్బయ్య, సోమిశెట్టి ప్రభాకర్, ఓర్సు శ్రీనివాసులు, కాకి చంద్ర, మున్వర్ బాషా, హాల్ మస్తాన్, రాణి, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ ఎంప్లాయ్‌మెంట్ అధికారి దోనప్ప తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు ప్రముఖ కంపెనీలు హాజరయ్యాయన్నారు. మొదట చిన్న ఉద్యోగమైనా చేరి తర్వాత అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. 62 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారిలో అర్హత, అనుభవాన్ని బట్టి 21 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉపాధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏక్ భారత్.. శ్రేష్ట భారత్ క్యాంపులో ప్రతిభ

వైవీయూ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల ఎన్‌సీసీ కేడెట్ అభిరామ్ అక్టోబర్ 25 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు పంజాబ్‌లో నిర్వహించిన ఏక్‌భారత్.. శ్రేష్టభారత్ క్యాంపులో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ తెలిపారు. క్యాంపులో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొన్న అభిరామ్ ఒక స్వర్ణపతకం, రెండు రజత పతకాలను సాధించినట్లు తెలిపారు. జాతీయ క్యాంపులో చక్కటి ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రమేష్, ఎన్‌సీసీ అధికారులు డాక్టర్ ఆర్. నీలయ్య, డాక్టర్ మహేష్, తెలుగుశాఖ విభాగాధిపతి సుందరేశ్వర్ పాల్గొన్నారు.